క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లిరూరల్‌: పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన పలువురు నాయకులు గురువారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. నాయకులు అంజయ్య, తిరుపతి, మల్లేశ్‌, జగన్నాథం, రాజు, స్వామి, పద్మయ్య, శ్రీనివాస్‌, అశోక్‌, దేవయ్య, శంకర్‌, రాజయ్య, దయాకర్‌ ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సింగిల్‌విండో డైరెక్టర్‌



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మక్కాన్‌సింగ్‌

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి లంబాడీతండాకు చెందిన సింగిల్‌విండో డైరెక్టర్‌ రాజునాయక్‌ గురువారం కాంగ్రెస్‌లో చేరారు. డీసీసీ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్‌ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, చల్లా రవీందర్‌రెడ్డి, గుంట బాపు, ఇసంపెల్లి అంజులు, కొమురయ్య ఉన్నారు.

బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి



సుల్తానాబాద్‌: సద్దుల బతుకమ్మ కోసం ఆటస్థలంతో పాటు నిమజ్జనం చేసే ప్రాంతాల్లో చదును చేయించినట్లు మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ముత్యం సునీత, కమిషనర్‌ మల్లికార్జున్‌ తెలిపారు. పట్టణంలోని పూసాల చెరువు వద్ద గురువారం ట్రాక్టర్‌తో శుభ్రం చేయించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు విద్యుద్దీపాలతో పాటు, రోడ్లను శుభ్రం చేసినట్లు తెలిపారు. కౌన్సిలర్‌ గుర్రాల శ్రీనివాస్‌ తదితరులు ఉన్నారు.

సెక్యూరిటీ హెడ్‌పై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గోదావరిఖనిటౌన్‌: గోదావరిఖని అద్దె బస్సు డ్రైవర్లను, క్లీనర్లను ఆర్టీసీ డిపో సెక్యూరిటీ హెడ్‌ గార్డు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అతడిపై సంస్థపరంగా చర్యలు తీసుకోవాలని మాదిగ జనచైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రమేశ్‌ గురువారం డిపో మేనేజర్‌ నాగభూషణానికి వినతిపత్రం అందజేశారు. రమేశ్‌ మాట్లాడుతూ అద్దె బస్సులు నడిపే కొంతమంది డ్రైవర్లను, క్లీనర్‌లను సెక్యూరిటీ హెడ్‌ ఎండీ వలీ మహమ్మద్‌ బెదిరింపులకు, మానసిక వేధింపులకు గురిచేస్తున్నాడని, వీరిపై డిపోలో తప్పుడు సమాచారం ఇస్తూ డ్యూటీలు చేయనీయడం లేదన్నారు. డ్యూటీలకు వచ్చిన వారిని అనుమతి లేదంటూ వెళ్లగొడుతున్నాడని ఆరోపించారు. డిపో మేనేజర్‌ సెక్యూరిటీ హెడ్‌పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఆయన కోరారు.

రోడ్డు ఆక్రమణకు అడ్డుకట్ట



వివరాలు సేకరిస్తున్న అధికారి

కోల్‌సిటీ: గోదావరిఖని శారదానగర్‌లో రోడ్డు ఆక్రమించి కొందరు వ్యక్తులు ప్రహరీ నిర్మించడానికి చేస్తున్న ప్రయత్నాన్ని గురువారం నగర పాలక సంస్థ టౌన్‌ప్లానింగ్‌ విభాగం అధికారులు అడ్డుకున్నారు. శారదానగర్‌లోని సాగర్‌ అపార్ట్‌మెంట్‌ పక్కన ఖాళీ స్థలంలోని 30 ఫీట్ల రోడ్డు స్థలాన్ని ఆక్రమించి, నిర్మాణాలు జరుపుతున్నారని అపార్ట్‌మెంట్‌ సభ్యుల నుంచి కమిషనర్‌కు ఫిర్యాదు వచ్చిందని అధికారులు తెలిపారు. కమిషనర్‌ ఆదేశాలతో టౌన్‌ప్లానింగ్‌ విభాగం అధికారి తిరుపతమ్మ వివరాలు సేకరించారు. అనంతరం రోడ్డు స్థలంలో వేసిన స్తంభాలను సిబ్బందితో తొలగించి పనులు నిలిపివేయించారు.



రామగుండం: జెన్‌కో గ్రౌండ్‌లో చండీహోమం



ధర్మారం: బోనాలతో తరలివచ్చిన భక్తులు

ప్రత్యేక పూజలు, హోమం

జూలపల్లి: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దేవి శరన్నరాత్రుల్లో అమ్మవారు శ్రీలలితాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు గురువారం అన్నపూర్ణ దేవిగా భక్తులకి దర్శనమిచ్చారు. ఎఫ్‌సీఐ ఎల్కలపల్లిగేట్‌లో దుర్గాదేవి మండపం వద్ద భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ధర్మారం: మండలంలోని నర్సింగాపూర్‌లో గురువారం భక్తులు దుర్గాభవాని ఆలయానికి బోనాలతో ఊరేగింపుగా వచ్చి మొక్కులు చెల్లించారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, బద్దం సుధాకర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అన్నాడి తిరుపతిరెడ్డి, రాజు విక్రం, అంజిరెడ్డి, మల్లారెడ్డి, శ్యాం, రోహిత్‌ హరీశ్‌ తదితరులు పాల్గొన్నారు.

కుంకుమపూజ

ఎలిగేడు: మండలంలోని ముప్పిరితోటలో, లాలపల్లిలో, ఎలిగేడులోని శ్రీషిర్డీసాయిబాబా ఆలయంలో, బీసీ కాలనీ(శ్రీశ్రీనగర్‌)లో, వాటర్‌ ట్యాంకు దగ్గర, శివాలయంలో దేవిశరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ప్రతిష్ఠించిన దుర్గామాత భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కుంకుమపూజ, అన్నదానం వంటి కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు భక్తులు అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించరు.



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిలో..



జూలపల్లి: కుమ్మరికుంటలో..

రామగుండం: శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గురువారం అంతర్గాం మండల కేంద్రంలోని శ్రీదుర్గామాత మండపంలో మాలధారణ భక్తులకు అన్నదానం చేశారు. ముర్మూర్‌కు చెందిన పూజారి పెండ్యాల విమలమ్మ-సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

చండీహోమం..

రామగుండం: పట్టణంలోని జెన్‌కో మైదానంలో ఏర్పాటు చేసిన శ్రీదుర్గామాత మిత్ర మండలి ఆధ్వర్యంలో చండీహోమం నిర్వహించారు. వేడుకల్లో జెన్‌కో ఈఈ సూర్యనారాయణరెడ్డి, ఏవో ఆరుముళ్ల భూమయ్య, కార్పొరేటర్‌ కౌశికలత, మండప నిర్వాహకుడు లగిశెట్టి రవికుమార్‌ పాల్గొన్నారు.



ఎలిగేడు: కుంకుమపూజల్లో మహిళలు



రామగుండం: అంతర్గాంలో అన్నదానం

కుటుంబ పాలనకు కేరాఫ్‌ కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌



మాట్లాడుతున్న గుజ్జుల రామకృష్ణారెడ్డి

కాల్వశ్రీరాంపూర్‌: కుటుంబ పాలనకు కేరాఫ్‌ కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌ పార్టీలని బీజేపీ నాయకులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం కాల్వశ్రీరాంపూర్‌లో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని దోచుకునేందుకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్‌ను, రాష్ట్రాన్ని దోచుకునేందుకు మళ్లీ ఎన్నికల్లో పాల్గొంటున్న బీఆర్‌ఎస్‌ను తరిమికొట్టాలని, బీజేపీ డబుల్‌ ఇంజన్‌ సర్కార్‌ను తెచ్చుకునేందుకు ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగ శ్రీనివాస్‌రెడ్డి, గుడిపాటి మోహన్‌రెడ్డి, చల్ల చంద్రమౌళి, రాధాకృష్ణ, సంతోష్‌ పాల్గొన్నారు.

ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకుంటున్నారు



సభకు వెళ్తున్న కాంగ్రెస్‌ నాయకులు

కాల్వశ్రీరాంపూర్‌: ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోరుకుంటున్నారని కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, పందిల్ల ఎంపీటీసీ రావి సదానందం, పెద్దరాతుపల్లి సర్పంచు ఓరుగంటి కొమురయ్య గౌడ్‌ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ బహిరంగసభకు కాల్వశ్రీరాంపూర్‌ నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు.

ఉద్యోగాల పేరుతో రూ.లక్షలు వసూలు చేశారు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: 'ఉద్యోగాల పేరుతో రూ.లక్షలు వసూలు చేసి ఆర్‌ఎఫ్‌సీఎల్‌ కాంట్రాక్టు కార్మికుల ఆత్మహత్యలకు కారణం మీరు కాదా' అని బీఆర్‌ఎస్‌ నాయకులను కాంగ్రెస్‌ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్‌, జిల్లా అధికార ప్రతినిధి చుక్కల శ్రీనివాస్‌ ప్రశ్నించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాతిపెల్లి ఎల్లయ్యపై అవాకులు చెవాకులు పేల్చిన బీఆర్‌ఎస్‌ నాయకులు నారాయణదాసు మారుతి మాటలను ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌లో చేరితే జీర్ణించుకోలేక ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నారు. బూడిద దందా, ఉద్యోగాల దందా, ఆర్‌ఎఫ్‌సీఎల్‌ కార్మికుల ఆత్మహత్యలపై గళమెత్తిన ఎల్లయ్యను విమర్శించడం మానుకోవాలన్నారు. సమావేశంలో నాయకులు రమేశ్‌, బొమ్మక రాజేశ్‌, దాసరి సాంబమూర్తి, సింహాచలం, దాసరి విజయ్‌, ఎండీ యాకూబ్‌ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ పథకాలపై ఇంటింటా ప్రచారం



ఫెర్టిలైజర్‌సిటీ: ప్రచారంలో కార్పొరేటర్‌ జ్యోతి



సుల్తానాబాద్‌: ప్రచారం చేస్తున్న నాయకులు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్‌ 39వ డివిజన్‌ ఖాజీపల్లిలో గురువారం కార్పొరేటర్‌ జెట్టి జ్యోతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌ పథకాలపై ఇంటింటా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ కృషితో రామగుండం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుంది అన్నారు. ప్రజల కోసం పనిచేస్తున్న ఎమ్మెల్యేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెట్టి రమేశ్‌, తన్నీరు సీత, అనుముల భద్రయ్య, దేవేందర్‌ పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలపాలి

సుల్తానాబాద్‌: అన్ని వర్గాల ప్రజల మద్దతు బీఆర్‌ఎస్‌ పార్టీకి ఉండాలని మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్‌, మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ముత్యం సునీత కోరారు. పట్టణంలోని ఐదో వార్డులో బీఆర్‌ఎస్‌ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్‌ పారుపల్లి జ్ఞానేశ్వర్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, ముత్యం రమేశ్‌, కౌన్సిలర్లు గుర్రాల శ్రీనివాస్‌, కూకట్ల గోపి, తిరుపతి, పసెడ్ల మమత, సంపత్‌, సాజిత్‌ గౌడ్‌ పాల్గొన్నారు.



మేనిఫెస్టో కరపత్రాలు ఇస్తున్న సర్పంచ్‌ కృష్ణ

బీఆర్‌ఎస్‌ మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం

రామగుండం: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం బీఆర్‌ఎస్‌ అభ్యర్థి, సిట్టింగ్‌ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతర్గాం మండల పరిధిలోని రాయదండి గ్రామంలో గురువారం సర్పంచ్‌ ధర్మాజి కృష్ణ నేతృత్వంలో బీఆర్‌ఎస్‌ మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటా పంపిణీ చేశారు.

లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు



కంటి ఆపరేషన్‌కు తరలిస్తున్న ప్రతినిధులు

కోల్‌సిటీ: రామగుండం లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో గురువారం సుమారు 200 మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడానికి క్లబ్‌ ప్రతినిధులు ఎంపిక చేశారు. కరీంనగర్‌ రేకుర్తి కంటి ఆస్పత్రికి గురువారం గోదావరిఖనిలోని లయన్స్‌ క్లబ్‌ కార్యాలయం నుంచి వీరందరినీ ప్రత్యేక బస్సులో క్లబ్‌ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, ప్రధాన కార్యదర్శులు కళావతి, కోశాధికారి మనీషా, సీనియర్‌ ప్రతినిధి తిలక్‌ చక్రవర్తి తరలించారు. కొంతకాలంగా లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉచిత కంటి పరీక్షలతో, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

బీజేపీలో చేరిక



మహిళకు కండువా కప్పుతున్న సునీల్‌రెడ్డి

ముత్తారం: మండలంలోని మచ్చుపేటలో పలువురు గురువారం బీజేపీ పార్టీలో చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చందుపట్ల సునీల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కిసాన్‌ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కండె సొమ్మ ఆధ్వర్యంలో సమారు 50మందికి పైగా పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పెయ్యల కుమార్‌, నాయకులు పోతరవేణి క్రాంతికుమార్‌, చొప్పరి సమ్మయ్య, కెక్కర్ల మహేశ్‌, కర్రె శ్రీవాణి, గొర్ల కొమురయ్య పాల్గొన్నారు.

బతుకమ్మల నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలన

జూలపల్లి: మండల కేంద్రంలో బతుకమ్మ నిమజ్జనానికి ఏర్పాట్లను సర్పంచ్‌ నర్సింహయాదవ్‌ పరిశీలించారు. స్థానిక హుస్సేన్‌మియా వాగు వంతెన సమీపంలో బతుకమ్మను నిమజ్జనం చేసేందుకు పంచాయతీ సిబ్బంది మొరం పోసి శుభ్రం చేశారు. బతుకమ్మ ఘాట్‌ వరకు విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు.

రాహుల్‌గాంధీ సభకు తరలిన కాంగ్రెస్‌ శ్రేణులు



ముత్తారం: సభకు తరలుతున్న నాయకులు



సుల్తానాబాద్‌ నుంచి..

యైటింక్లయిన్‌కాలనీ: పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్‌ అగ్రనేత రాహుల్‌గాంధీ భారీ బహిరంగ సభకు కాలనీ కాంగ్రెస్‌ శ్రేణులు గురువారం తరలివెళ్లారు. వెళ్లిన వారిలో కాంగ్రెస్‌ జిల్లా వైస్‌ ప్రెసిడెంట్‌ మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు రాజేశ్‌, కార్పొరేటర్‌ శంకర్‌నాయక్‌, చక్రపాణి, రాములు, వీరారెడ్డి, తిరుపతి, రాజు ఉన్నారు.

సుల్తానాబాద్‌: పట్టణంలోని పలు ప్రాంతాల నుంచి పెద్దపల్లిలో నిర్వహించిన బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు

ఎలిగేడు: బహిరంగ సభకు మండలంలోని 12 గ్రామాల నుంచి కాంగ్రెస్‌ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌ రెడ్డి, సుల్తాన్‌పూర్‌ సర్పంచ్‌ వెంకటేశ్వర్‌రావు, ఎలిగేడు ఉపసర్పంచ్‌ కోరుకంటి వెంకటేశ్వర్‌రావు, మాజీ సర్పంచ్‌లు బాలసాని పర్శరాములుగౌడ్‌, కొండ తిరుపతిగౌడ్‌, నాయకులు ఉన్నారు.

ముత్తారం: మండలంలోని 14 గ్రామాల నుంచి గురువారం రాహుల్‌గాంధీ బస్సు యాత్రకు, బహిరంగ సభకు కాంగ్రెస్‌ ఆధ్వర్యంలో భారీగా జనం వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం తరలివెళ్లారు.



యైటింక్లయిన్‌కాలనీ: సభకు తరలిన నాయకులు

ఓదెల: పెద్దపల్లిలో జరిగిన సభకు ఓదెల నుంచి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి రవిగౌడ్‌, జిల్లా నాయకులు చీకట్ల మొండయ్య ఆధ్వర్యంలో భారీఎత్తున తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్‌, శ్రీనివాస్‌, సది, వెంకన్న ఉన్నారు.

జూలపల్లి: బహిరంగ సభకు మండల కేంద్రంతో పాటు గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు బొజ్జ శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో సభకు వెళ్లారు.

ఆధార్‌ అప్‌డేట్‌.. ప్రజల ఇక్కట్లు

- కేంద్రాల్లో పెరిగిన రద్దీ
- సెంటర్లలో సిబ్బందిని పెంచాలని వేడుకోలు



రద్దీగా ఉన్న ఆధార్‌ సెంటర్‌

జ్యోతినగర్‌: కేంద్రం ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో ప్రజలు అప్‌డేట్‌ కోసం ఆధార్‌ కేంద్రాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. గతంలో ఆధార్‌ నమోదు సమయంలో మౌఖికంగా ఇచ్చిన వివరాల ప్రకారం ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకోవాలంటే సంబంధిత పత్రాలు అవసరం కానున్నాయి. విద్యార్థులు, విద్యావంతులు వారి ధ్రువీకరణ పత్రాలు ఉండటంతో ఇబ్బందులు లేవు. కానీ నిరక్షరాస్యులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారు సంబంధిత పత్రాలు లేకపోవడంతో ఆధార్‌ అప్‌డేట్‌ కావడం లేదు. ఆధార్‌ కార్డులో మరోలా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఇతర ధ్రువ పత్రాల్లో ఉన్నట్లుగా ఆధార్‌ అప్‌డేట్‌ చేసుకోవాలి్సన అవసరం ఏర్పడింది. పాస్‌పోర్టు, బ్యాంకు ఖాతాలు, రేషన్‌ కార్డును ఆధార్‌కు అనుసంధానం చేయడంతో ఇతర పత్రాల్లో ఉన్న విధంగా పేరు, పుట్టిన తేదీలను అప్‌డేట్‌ చేసుకోవాల్సిన అవసరం ఉంది. పట్టణ ప్రాంతాల్లో ప్రజలు అప్‌డేట్‌ చేసుకుంటున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

సిబ్బంది లేక ఇబ్బందులు..

ఎన్టీపీసీ రామగుండం ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని మీసేవ కేంద్రంలో సిబ్బంది అప్‌డేట్‌ చేయడంలో జాప్యం చేయడంతో ప్రజలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండి ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు తాగడానికి నీరు లేకపోవడం, టాయిలెట్స్‌ లేకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల అవసరాలను తీర్చేందుకు సౌకర్యాల కల్పనతో పాటు ఆధార్‌ కేంద్రంలో సిబ్బందిని పెంచాలని కోరుతున్నారు.

ఆధార్‌ అప్‌డేట్‌ చేస్తున్నాం



దసరా సెలవులు కావడంతో ఆధార్‌ అప్‌డేట్‌ కోసం ప్రజలు ఎక్కువ మంది వస్తున్నారు. అప్‌డేట్‌ చేయడానికి ఒకరే ఉండటంతో కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నాం.

– పల్లెబాపు, మేనేజర్‌, ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌ ఆధార్‌ కేంద్రం

ఓదెలలో బతుకమ్మ వేడుకలు



ఓదెల: మండలంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఓదెలలోని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, మహిళలు గురువారం పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడిపాడారు. సమీపంలోని వినాయకసాగర్‌లో నిమజ్జనం చేశారు.



ప్రధాన రహదారిపై గుంతలు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రం నుంచి పొట్యాల వైపు వెళ్లే ప్రధాన రహదారిలో బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో రెండేళ్ల క్రితం ఎస్సారెస్పీ శాఖ ప్రధాన రహదారిని తవ్వి భారీ పైపులైన్‌ వేసి కేవలం మట్టితో పూడ్చివేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో పాటు సమీపంలోనే హైదరాబాద్‌ మెట్రోవాటర్‌ పంపుహౌజ్‌కు మెటీరియల్‌తో భారీ వాహనాలు రాకపోకలతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. రాత్రివేళల్లో వచ్చే వాహనాలు భారీ కుదుపులకు లోనవుతున్నాయని, అధికారులు వెంటనే బీటీ రహదారి వేయాలని వాహనదారులు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్‌ నాయకులు



కాంగ్రెస్‌లో చేరుతున్న జగన్‌మోహన్‌రావు

ముత్తారం/రామగిరి: ముత్తారం మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, బీఆర్‌ఎస్‌ నాయకుడు నాగినేని జగన్‌ మోహన్‌రావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మైదం వరప్రసాద్‌, పోతారం బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు జాగిరి కుమార్‌యాదవ్‌ కాంగ్రెస్‌లో చేరారు. గురువారం రామగిరి మండలం సెంటినరీకాలనీలో రాహుల్‌గాంధీ బస్సు యాత్రలో భాగంగా మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నాగినేనికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంట పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, నాయకుడు వనం రాంచందర్‌రావు ఉన్నారు.